# యువత హోరు.. కారు జోరు


బీఆర్‌ఎస్‌లో చేరిన దూలూరు గ్రామ యువకులు, గ్రామస్తులతో వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- చల్మెడ సమక్షంలో పెద్దఎత్తున గులాబీ గూటికి..
- అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమయ్యే చేరికలు
- కండువా కప్పి ఆహ్వానించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మీనరసింహారావు

వేములవాడ, అక్టోబర్ 22: అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో గులాబీ గూటికి చేరికల పర్వం జోరందుకున్నది. బీఆర్‌ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో ఇప్పటికే వేలాది మంది యువకులు, మహిళలు, కులసంఘాల సభ్యులు, ఇతర పార్టీల నాయకు లు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆదివారం కథలాపూర్ మండలం దూలూరుకు చెందిన సుమారు 50మంది యువకులు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ చైర్మన్ సౌజన్య-గంగాధర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మి-గంగారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి-నాగరాజు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జూపాక మహేశ్, నేతలు మిర్యాల వెంకటేశ్వరరావు, మేడిపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వేములవాడలోని తన నివాసంలో చల్మెడ వారికి కం డువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అలాగే కోనరావుపేట మండలం కొలనూర్‌కు చెందిన పలువురు యువకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి స్వాగతం పలికారు. యువకులు కష్టపడి పనిచేయాలని చల్మెడ సూచించారు. చల్మెడ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తామని పార్టీలో చేరిన యువకులు స్పష్టం చేశారు.


పార్టీలో చేరిన దూలూరు గ్రామానికి చెందిన పెద్దమనిషిని ఆప్యాయంగా పలుకరిస్తున్న చల్మెడ

## కోరెం బతుకమ్మ వేడుకల్లో వినోద్


కోరెంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఆయన సతీమణి డాక్టర్ మాధవి, కుటుంబ సభ్యులు

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అత్తగారి ఊరు బోయినపల్లి మండలం కోరెంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి డాక్టర్ మాధవి పుట్టింటిలో బతుకమ్మ పేర్చగా, కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి సంతోషంగా ఆడిపాడారు. తర్వాత కిష్టమ్మ చెరువు వరకు బతుకమ్మను నెత్తిన ఎత్తుకెళ్లి నిమజ్జనం చేశారు. వినోద్ పర్యటనతో గ్రామస్తులు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వారి కుమారుడు డా ప్రతీక్, కోడలు డాక్టర్ హర్శిణి, సర్పంచ్ చెన్నాడి రాజ్యలక్ష్మి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

– బోయినపల్లి, అక్టోబర్ 22


వేముల మంజులమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు, చిత్రంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి

## మంత్రి ప్రశాంత్‌రెడ్డిని పరామర్శించిన చల్మెడ

వేములవాడ, అక్టోబర్ 22: రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ ఇటీవల మృతి చెందగా, ఆదివారం బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పరామర్శించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి స్వగ్రామమైన వెల్పూర్‌కి వెళ్లి మంజులమ్మ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రశాంత్‌రెడ్డిని పరామర్శించి సానుభూతి తెలిపారు. వారి వెంట కథలాపూర్ జడ్పీటీసీ నాగం భూమ య్య, కథలాపూర్ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గడిల గంగాప్రసాద్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బద్దం మహేందర్, తదితరులు ఉన్నారు.

## మహిషాసురమర్దిని అమ్మవారికి ఘనంగా మహాపూజ

వేములవాడ టౌన్, అక్టోబర్ 22: శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా రాజన్న ఆలయంలో వెనుకభాగంలో గల మహిషాసురమర్దిని అమ్మవారికి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఈ అమ్మవారికి మహాపూజ నిర్వహించడం ఇక్కడ అనాధిగా వస్తున్న ఆచారం. అందులో భాగంగానే ఉదయం ప్రత్యేక అర్చనలు, రాత్రి మహాపూజలను వైభవోపేతంగా నిర్వహించారు.


మహిషాసురమర్దిని అమ్మవారికి మహాపూజ నిర్వహిస్తున్న అర్చకులు


పూజలో పాల్గొన్న భక్తులు

